Regd. No. II/NL 15

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 1-11-74

"ఆల్‌విటాల్"

నరముల పటుత్వము, రక్తపుష్టి
జీర్ణశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.
వి. యస్. శర్మా
రాయాజీవీధి, నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 44

BIRLA'S
WONDAR METAL
SAPTHAGIRI
HINDALIUM
VIJAYA
Hindalium Distributors
Chinna Bazaar - NELLORE

# పి. జి. సెంటర్‌గా నెల్లూరును ఎట్లా కాదనగలరు?

నెల్లూరు పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ అర్ధంతరంగా నీరుగారిపోబోతుందా? దేనికీ నప్పేదిక్కు లేకపోనుందా? అందని ద్రాక్షపండు కానుందా? ఆకాశకుసుమంగా మారనుందా? సాక్షాత్తూ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సెప్టెంబరు 20 తేది వేలాది జనసముదాయం ఎదుట ఎలుగెత్తి చాటినమాట బొత్తిగా ఎలక్షన్ వాగ్దానం కంటే అల్పాయుష్షతో నీటిమూట కాబోతుందా?

28 తేది సాయంకాలం కో.ప్రా.జి.మం. అధ్యక్షుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డి టి. వ. నందనోద్యానంలో పత్రికా విలేఖరులను సమావేశపరచి నెల్లూరు పి. జి. సెంటరుమీద బండరాయంతటి అనుమానం పడవేశారు. చల్లనివేళ చావుకబురు చల్లగా చెవినవేశారు.

19 తేది హైదరాబాదులో కోస్తా అభివృద్ధిసంఘ సమావేశం జరిగింది. నెల్లూరు పి. జి. సెంటర్ను గురించి ప్రభుత్వంనుండి నిర్దిష్ట ప్రతిపాదనలంటూ ఏవీలేకపోయినా ముఖ్యమంత్రి నెల్లూరుసభల్లో చేసిన ప్రకటనలాధారంగా దాన్ని అజెండాలోచేర్చారట. ప్రభుత్వ వాటాక్రింద యివ్వాల్సిన 25 లక్షల్లో మొదటి సంవత్సరం ఐదులక్షలు మంజూరుచేయాలని ప్రతిపాదించారు.

కానీ తీరా చూడబోతే నెల్లూరికి పంగనామాలు పెట్టేపనేదో ఢిల్లీస్థాయిలో జరిగినట్టు తేలింది. ఇటీవల ఢిల్లీ సందర్శించుకుని వచ్చిన విద్యాశాఖ కార్యదర్శి పి. వి. సెంటర్ల స్థాపనకు కడప, కర్నూలు ఎన్నికయినట్లు తెలియచేశారట. దానిమీద వెంటనే ఆర్. డి. ఆర్. 'అందుకు నేనొప్పుకోను; ముఖ్యమంత్రి బహిరంగ ప్రకటన చేశారు, కమిట్ అయిపోయారుగనుక ఇక వెనక్కు పోవడానికి వీల్లేద'ని గట్టిగా వాదించారట.

అదీగాక, అసలు పి. జి. సెంటర్ల స్థాపన విషయంలో ప్రభుత్వం పునరాలోచనలో వుందని ఆర్. డి. ఆర్. అన్నారు. పి. జి. సెంటర్లమీద పెత్తనం ప్రభుత్వానిదా, యూనివర్సిటీలదా అనే ధర్మసందేహం ఏర్పడిందట. అదీ సంగతి.

మొత్తానికి ఆర్. డి. ఆర్. గారి మాటలనుబట్టి మనకు పి. జి. సెంటర్ రావడమనేది పెద్ద అనుమాన వలయంలో పడిపోయిందన్నమాట! ఎస్ వి. యూనివర్సిటీ సిండికేట్ పూర్వాపరాలన్నీ కూలంకషంగా చర్చించి పి. జి. సెంటర్లకు కర్నూలు, నెల్లూరును సిఫారసు చేయగా, ఇప్పుడు మళ్ళీ నెల్లూరును కాకి ఎత్తుకపోయి, కడప రొట్టె విరిగి నేతిలో పడాల్సిన అవసరమేమొచ్చిందో అర్థంకాదు. యూనివర్సిటీ నిర్ణయాన్ని ఇప్పుడు ఎవరైతేమాత్రం ఎట్లాకాదనగలరు? ఆ అవకాశంవుందా?

పి. జి. సెంటర్లు ఎక్కడ నెలకొల్పాలనే నిర్ణయం ప్రభుత్వానిదికాదు; యూనివర్సిటీది. సిండికేట్ చేసే ఆ నిర్ణయాన్ని పరిశీలించి అంగీకరించాల్సింది మొత్తంఖర్చులో 80 శాతం భరించే యు. జి. సి.



మరచిపోలేని మనసర్దార్!

(సర్దార్ పటేల్ శత జయంత్యుత్సవాలు 31 తేది దేశమంతటా ప్రారంభమయ్యాయి)

యూనివర్సిటీ నిర్ణయంకూడా అవామీగా జరగడానికి వీలులేదు. యు. జి. సి. నిర్దేశించిన నిబంధనలున్నాయి; వాటికి అనుగుణంగానే నిర్ణయంచేయాలి. ఒక్కోప్రాంతంలో కాలేజీలసంఖ్య, పి. జి. కోర్సులకు వెళ్లే విద్యార్థుల సంఖ్య వగైరాలు లెక్కలకు తీసి నిర్ణయానికి వస్తారు. నిర్ణయం సక్రమంగా లేకపోతే యు. జి. సి. తిరగ్గొడుతుంది!

—కొరవ 6 వ పేజీలో




బహుమతి పొందినవారు:
కె. వెంకటసుబ్బయ్య, ఇందుకూరుపేట

బహుమతి అందించువారు:
అల్లాడి వాసుదేవన్‌గారు.

Presented to the Winner
Bush Stereo Record Player

★

**Buy and Save**

## Chellarams

(Group of Companies)

**BLUE MOON TEX**
KAPU STREET
NELLORE.

Tel. 1276.

Show Room Hours 9-30 a. m. to 1 p. m.
and 3-00 to 7-30 p. m.

# జయప్రకాష్‌తో పోరునష్టం, పొందులాభం!

ప్రధానమంత్రి కార్యసాధన సాటి లేనిది. ఒక్కసారిగా రెండు పక్షులను కొట్టవలెనని సంకల్పించినది. కమ్యూనిస్టుపార్టీ ద్వారా జయప్రకాశ్ ఉద్యమాన్ని, చవాన్-జగజీవనులద్వారా అమెరికా ప్రేముఖ్యాన్ని జయించడానికి పూనుకున్నది.

శంకరదయాల్‌శర్మ - ఉమాశంకర దీక్షితులు కమ్యూనిస్టులకు సుముఖులు కారు. వారిని ఆయాస్థానాలనుండి తొలగించి, బరువాభాయిని కమ్యూనిస్టుపార్టీకి అప్పగించడం గమనించవలసిన విశేషం.

స్వరూపమెరుగదగిన లెనినిస్టులు ఇది గ్రహించలేకపోవడం శోచనీయం. అందువలన, ఈ విషయంలో కమ్యూనిస్టుల కంటె మార్క్సిస్టులు మంచి లెనినిస్టులని పించుకున్నారు.

జయప్రకాశ్ ఉద్యమం ఎటువంటిదంటె, చివరకు సర్వోదయ-సోషలిస్ట్-కమ్యూనిస్ట్-మార్క్సిస్ట్ శక్తులే కలిసి దానిని నవలీకృతం చేయగలవు. మిగిలిన పార్టీలు కొనవరకు రాలేవు; వాటిలోనుంచి లీలి కొందరు కొనవరకు ఆ పి మ్మట రాగలరేమో! ఇటువంటి ఉద్యమాన్ని వర

## మండి జగన్నాథం

జయప్రకాశ్ ఉద్యమాన్ని ఓడిస్తే క-పార్టీకి వచ్చేలాభం? శూన్యం. ఎందుకంటే జయప్రకాశ్ తలపెట్టిన నూతన ఎన్నికల విధానం, సంపూర్ణ విప్లవధ్యేయం కమ్యూనిస్టులైనవారు-మార్క్స్, లెనిన్ అనుయాయులు-నిజంగా మెచ్చుకోవలసినది.

అశేషమైన పేద ప్రజలు స్వేచ్ఛగా తమ ఇష్టమైన అభ్యర్థిని ఎన్నుకుంటారు; అట్టి అభ్యర్థులు శాసించే సంపూర్ణ విప్లవ పథకం ద్వారా, ఏ స్థాయికాస్థాయిలో స్వప్రయోజకుల విధానాలను అవలంబనెట్టి, ప్రజలందరికీ ఉపకరించే విధానాలను అమలు జరపుతారు. అట్టి ప్రయోగానికి అవకాశం లభ్యం కావడం కోసమే, బీహార్‌లో శాసనసభను రద్దు చేయవలెనని జయప్రకాశ్ కోరేది.

ఈ సూక్ష్మం గ్రహించలేక అనేక మంది సర్వోదయ నాయకులు ఏవేవో ప్రశ్నలు వేస్తున్నారు. కాని, నవసమాజ ప్రసాదంగా స్వీకరించలేక, దానిని ఎదిరించే 'బూర్జువా, కరప్ట్' శక్తితో చేతులు గలపడం సమర్థనీయమా? ఇప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని 'బూర్జువా, కరప్ట్' అని కమ్యూనిస్టు పత్రికలు దుయ్యబట్టని రోజు లేదుగదా!

ఐతే, ఇలా ఎందుకు జరిగింది? ఒక భ్రమ వల్ల. సోవియట్ యూనియన్‌తో స్నేహంగా వున్నవారు తమవారని, ఎట్లయినా వారిని కాపాడవలెననీ, వారిని ఎదిరించేశక్తులన్నీ ఫాసిస్టు-రియాక్షనరీలని కమ్యూనిస్టుల భావన. ఈ జిప్టులో, అంతకుముందు సుడాన్‌లో, కలిగిన అనుభవాల గుణపాఠాలను వీరు గ్రహించలేకపోవడం శోచనీయం.

ఈ దేశంలో కన్సర్వేటివ్, లిబరల్, రాడికల్ శక్తులేవి పవర్‌లో వున్నా రష్యాతో సన్నిహితంగా వుండక తప్పదు. ఇక్కడి సంగతి నందర్భోచితం. ఇందుకు పాకిస్తాన్-చైనాల చేష్టలు కారణాలు. కాగా అమెరికాతోనే హాయిగా మైత్రిని పెంచుకునే (మధ్య మధ్య చిన్న చిన్న గొడవలు వచ్చినాసరే) రష్యాతో ఇండియా స్నేహాన్ని పెంచుకోవడంలో బాధ ఏమున్నది?

ప్రజలకు దూరమై క. పార్టీ మరింత బలహీనమైపోతే, ప్రధానమంత్రికి సంతోషమేగదా! ఇలాగా జయప్రకాశ్ మీదకు మూకలతో తనకు కీర్తి దాంపత్యకు పొరపు చేసుకోవచ్చును; ఈ విధంగా ప్రధానికి రెండులాభాలు.

ఇక అమెరికాసంగతి. రష్యాతో పని తీరింది. రష్యాయే మన వెంటబడి మనకు సహాయమందిస్తుంది ఇవ్వకున్నా, మరొకవైపునుంచి ఆ సహాయం వస్తుంది. స్వర్ణసింగ్ ఎటు అభిముఖంగా వుండెనో-లోకంయొక్క నమ్మికలో-అందరెరిగినదే; అందువల్ల, తన గొప్ప సామర్థ్యాన్ని మరొకరంగాన ప్రదర్శించమని ఆయనను పంపివేసి, మరొకర్ని ఆ స్థానంలోకి ప్రధాని తెచ్చినది. కృష్ణమీనన్ దిగిపోయినతర్వాత ఈయననేగదా ఆ స్థానంలోకి తెచ్చినది! ఐతే ఈయన అమెరికాకు ఇష్టుడా? కాకపోవచ్చు, కాని సోవియట్ యూనియన్ అభిమానించే వ్యక్తి కాకుంటే సరిపోతుంది. ప్రధాని అవలంబించే ఈ తంత్రం సఫలమవుతుందా? అమెరికాకు సంబంధించినవరకు అవుతుంది. (అమెరికా చిత్తవృత్తి నేడు మనతో సమాధానవైఖరికి సిద్ధంగా వున్నది). కాని, జయప్రకాశ్ ఉద్యమం తరగడానికి తోడ్పడదు.

. . .

— తరువాయి 11 వ పేజీలో

త్వరపడండి!

మంచి అవకాశము!

డబ్బు పొదుపుచేయండి!


PHILIPS

ఈరోజే COOL HOME పంకాలు కొనండి!

ఉచితముగా రూ 40 విలువగలిగిన "మిసిమిశాకు"
బహుమతి పొందండి!

తే 16-10-74 ది మొదలు
తే 13-11-74 ది వరకు

ఈ క్రింద కనుపరచిన సీలింగు ఫ్యానులకు
36" సీలింగు ఫ్యాను రూ 339 లు
4." సీలింగు ఫ్యాను రూ 349 లు
48" సీలింగు ఫ్యాను రూ 389 లు
56" సీలింగు ఫ్యాను రూ 409 లు
(పన్నులతోసహా)



అనుమతిపొందిన డీలర్సు

బాబు ఎలక్ట్రానిక్సు
Phone No. 1212
కాపువీధి — నెల్లూరు.

కొనండి COOL HOME దీనికి మించినదానిని కొనలేరు!

70 ఏళ్లనాటిమాట

# నేటికీ తీరనికోర్కె ఉదయగిరి, కనిగిరులకు రైలుసౌకర్యం!

డెబ్బయ్యేళ్ళనాటి మొట్టమొదటి నెల్లూరు జిల్లా కాన్ఫరెన్సులో ప్రధానంగా, అన్నిటికంటె ముందుగా, చర్చ చర్చిన మునిసిపాలిటీ, జిల్లాబోర్డు వగైరా స్థానిక సంస్థల్లో ప్రజాప్రాతినిధ్యాలు, ప్రభుత్వాధికారుల ప్రాబల్యాలు, ఎన్నికలతీరుతెన్నులు వగైరాసమస్యలను గురించి లోగడ కూలంకషంగానే ముచ్చటించుకున్నాం. ఇక దాని తర్వాత ప్రాధాన్యమిచ్చి చర్చించిన అంశం వ్యవసాయం. జిల్లా వ్యావసాయిక సమస్యలను గురించి, రైతాంగం ఎదుర్కొంటున్న కష్టనష్టాలను గురించి, ప్రభుత్వ ఉదాసీనవైఖరిని గురించి 1909 నాటి జిల్లా కాన్ఫరెన్సు నిశితంగానే, విశదంగానే చర్చించింది.

ఆహ్వానసంఘాధ్యక్షుడు బి. వి. వెంకట్రామయ్యర్ స్వాగతోపన్యాసంలో రైతు సమస్యలను ప్రస్తావించి, ప్రభుత్వ విధానాలను విమర్శించి, తగు సూచనలిస్తాడు. ఆయనిట్లా అంటాడు-"మన జిల్లా ప్రధానంగా వ్యావసాయిక ప్రాంతం. మనకేదైనా వ్యాపార సాహసాలుంటూవుంటే అవి వ్యవసాయానికి సంబంధించినవే. వ్యవసాయ ఫలితాలమీద, పశువులమీద మనం దెబ్బకొడగిన వ్యాపారమే సాగిస్తున్నాము. ఒంగోలు ప్రాంతం ఈజిల్లాలో భాగంగావుండినప్పుడు పశుసంపదకది ప్రసిద్ధంగావుండేది. ఇప్పటికీ ఒంగోలు డివిజనుగొని ఉత్తర తాలూకాలు పశుసంపదలో యావద్భారత ఖ్యాతి నార్జించాయి. మందిరకం ఎద్దులు, ఆవులకు ఒంగోలు పెట్టింది పేరుగావుంది; ఏటా

## గోపాలకృష్ణ

ఒంగోలులో జరిగే పశుప్రదర్శనలో బహుమతులు పొందుతూ ప్రఖ్యాతిచెందింది. చాలకాలంగా అన్నిరకాల పశువ్యాపారాల్లో మన జిల్లా ఒక ముఖ్యకేంద్రంగా వుంటూంది. ఇప్పటికీ మనజిల్లా పశువులను కడప, అనంతపురం, బళ్ళారి, కర్నూలు వగైరా జిల్లాలకు నైజాంలోని దక్షిణ ప్రాంతాలకు, బొంబాయిరాష్ట్రంలోని దక్షిణాది జిల్లాలకు ఎగుమతి చేస్తున్నాము.

కాబట్టి మనజిల్లా రైతాంగం తమ పశుసంపదను యింకా సమృద్ధిపరచుకోడానికి,

— తరువాయి 11 వ పేజీలో

శ్రీ నవీన్ వస్త్రాలయ
ట్రంకురోడ్డు :: నెల్లూరు
ఫోన్. 338

దీపావళి ప్రత్యేక కానుక

వెంకటగిరి - మాధవరం - వరయూర్ -
కోయంబత్తూరు - గద్వాల సరిక్రొత్త
నేత చీరలు

కంచి, బెనారస్, బెంగుళూరు, ధర్మవరం
పట్టు చీరలు

డి. సి. యం. - జియాజి - గ్వాలియర్
షర్టింగ్స్ సూటింగ్స్

వగైరా అన్నిరకములు సరసమైన ధరలకు దొరకును
దయచేసి విచ్చేయండి.

నూనెగింజల ఉత్పత్తి : కొన్ని సూచనలు

# అరటిలో ప్రొద్దుపొడుపు పండించవచ్చు!

శ్రీ ఎస్.ఎస్. రాజు

మనదేశములో సుమారు 30 లక్షల 40 వేల హెక్టారుల నేలలో సన్న అవాలను ప్రధానమైన నూనెగింజలపంటగా పండిస్తున్నారు. రబీ లేక వేసవి ఋతువులో నూనెగింజలపంటలను పండించుటద్వారా హెక్టారుకు ఒకటన్ను (1 నుండి 5 టన్నుల వేరుసెనగగింజలు లేక 3 టన్నుల సన్న అవాలను) నూనెను ఉత్పత్తిచేయవచ్చును.

**తేమను సంరక్షించుట**

(i) ఆ లేక తరామిరా పంటలను పండించునప్పుడు విత్తనములను చల్లుటకు ముందు అవి బాగా తేమకలిగివుండేటట్లు చూడాలి. విత్తనములను ఒక గుడ్డనందిలో వేసి కట్టుటకాని, తడిమట్టిని వాటిపైకప్పుట కాని చేయాలి. విత్తనములను చల్లినవెంటనే నేలను చదునుచేయాలి.

(ii) తరామిరా, ఆవాలు, ఆవపంటలను బరాని పరిస్థితులలో పండించునప్పుడు మొక్కల వరుసలమధ్య పచ్చిరొట్టనుకాని, ఎండురొట్టనుకాని మద తొక్కాలి.

**ఎరువుల సంరక్షణ**

(i) సన్న అవాలను పండించునప్పుడు మొత్తము నేలకు వేసే నత్రజని ఎరువులో సగభాగమును గొర్రు సహాయముతో విత్తనములను చల్లే సమయములో నేలకు వేయాలి. మిగిలిన సగభాగమును అవ ఆకులపైన పిచికారీ చేయాలి. ఆ విధముగా

—తరువాత 8 వ పేజీలో




## బంగారు పంటల రహస్యం!

మీ పొలంలోని వరిపైరు బంగారుపంట పండాలంటే రహస్యమేమిటో తెలుసా?

విత్తనాలుకాదు; ఎరువులుకాదు; కృషికూడా కాదు--

సకాలంలో సస్యరక్షణ చర్యలే కీలకం!

తెగులు మనకంటికి కనపడేసరికే కొంతనష్టం జరిగిపోయివుంటుంది—

అందువల్ల ముందు జాగ్రత్తగా మందులు చల్లడం ఎప్పుడూ మంచిది

పరి తెగుళ్ళకు అవసరమైన అన్ని మందులూ మావద్ద వున్నాయి

| పొడిరూపంలో | ద్రావణరూపంలో |
| --- | --- |
| బి. హెచ్. సి 5%, 10% | ఎండ్రిన్, ఆల్ డ్రిన్, |
| డి. డి. టి. 5%, 10% | మలాథియాన్, |
| మలాథియాన్ 2%, 4%, 5% | ఎండోసల్ఫాన్, |
| ఎండోసల్ఫాన్ 4% | డి. డి. టి. |

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్ (ప్ర) లిమిటెడ్

నెల్లూరు-2 (ఫోన్ : 67)


# మిరప-

## తెగుళ్లు : నివారణలు

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం
(జిల్లా సస్యరక్షణాధికారి)

నెల్లూరుజిల్లాలో మిరప ఒకముఖ్యమైన వాణిజ్యపంట. అక్టోబరులో విస్తారంగా మిరప నాటుతారు. ఈ సందర్భంలో ఈ పైరుకు వచ్చు కీటకములు, తెగుళ్ళ వాటి నివారణ క్రింద తెలుపబడినది.

ముడత లేక త్రిప్స్ అనునది నారుమళ్ల నుండి అన్నిదశలలో ఈ పంటను ఆశిస్తుంది. ఆకుల అడుగు భాగం నుంచి రసాన్ని పీల్చివేస్తాయి. ఆకులు ముడుచుకొనిపోయి వివర్ణమౌతాయి. తీవ్రంగా ఆశిస్తే ఆకులు చాలావరకు రాలిపోయి మొక్కలు చచ్చిన వాటంగా కనబడుతాయి. బి.హెచ్.సి 10 శాతం పొడరును ఎకరానికి 10 కిలోల చొప్పున చల్లాలి. మలాథియాన్ 500 మిల్లిలీటర్ల చొప్పున లేక రోగార్ 330 మి.లీ.లేక మెటసిస్టాక్స్ 300 మి.లీ. చొప్పున ఎకరమునకు పిచికారి చేయాలి.

ఆకుపురుగు లేక ఆకుపచ్చ రంగుగా వుండును. తల నల్లగావుంటుంది. ఇది ఆకులను విపరీతంగా తింటుంది ఎండ్రిన్ 500 మి.లీ లేక ఎండోసల్ఫాన్ 500 మి.లీ. లేక 600 మి.లీ. మలాథియాన్ ఎకరమునకు పిచికారి చేసి నివారణ పొందవచ్చును.

కాయ తొలుచు పురుగుకూడ మిరపను ఆశిస్తుంది. దీని నివారణకు కూడ మలాథియాన్ 500 మి.లీ గాని లేక సెవిన్ 50%-1 కేజి గాని, ఎండ్రిన్ 500 మి.లీ. గాని పిచికారి చేయవచ్చును.

కొమ్మ, కాయ కుళ్ళు తెగులు ఎక్కువగా మిరపను ఆశిస్తుంది. పైరు పూతకురాగానే ఈ తెగులు కనబడుతుంది. పూత ఎండిపోతుంది పైరు కాపుమీద వున్నప్పుడు కాయలమీద నిలువు మచ్చలు ఏర్పడి ఆ తరువాత ఆ భాగం వివర్ణమై కాయలు కుళ్ళి రాలిపోతాయి. గింజలకూడ తట్ట కట్టుకొని నలుపురంగుగా మారుతాయి. వాటి కాయలు ఎక్కువై, నాణ్యత, దిగుబడి దెబ్బతింటాయి. దీని నివారణకు విత్తనములను కాప్టాన్‌తో గాని, థైరమ్‌తో గాని 1 : 300 నిష్పత్తిలో కలపవలెను. పైరు పూతకు వచ్చినప్పటినుండి మూడు నాలుగుసార్లు 15 రోజులకొకసారి డైథేన్ జడ్ లేక బ్లూకాపర్‌లాంటిమందును ఎకరానికి 1 కిలో చొప్పున, లేక డైథేన్ జడ్ లేక థైరాం, లేక డైనాబ్ పంపకు 500 గ్రాముల చొప్పున పిచికారి చేయవలెను.

బూడిద తెగులు మరియొక తెగులు. ఇది ముఖ్యంగా డిసెంబరు, జనవరినెలలో కనబడుతుంది. క్రింది ఆకుల అడుగు భాగంలో బూడిదవంటి తెల్లటిబూజు ఏర్పడుతుంది. ఆకులపైభాగం ఎర్రగా కనబడి,

— తరువాత 8 వ పేజీలో

మనరాష్ట్రానికి ఏటా 15 కోట్లు ఆదాయమిచ్చే గొర్రెల సంపద వుంది

# నిమోనియా వ్యాధినుండి వాటిని రక్షించుకోవాలి!

శ్రీ భాస్కరన్ థామస్

**తిరుపతి పరిశోధన**

తిరుపతి పశువైద్య కళాశాలలో గొర్రెలకు వచ్చే న్యుమోనియా వ్యాధినిగురించి పరిశోధనలు జరుగుతున్నాయి. దేశం మొత్తంమీద 4 కోట్ల 50 లక్షల గొర్రెలున్నాయి. వీటిలో 13 మొదలు 30 శాతం దాకా ఈవ్యాధికి గురిఅవుతున్నాయి. ఫలితంగా ఉన్ని ఉత్పత్తి, మాంసం ఉత్పత్తి దెబ్బతింటున్నాయి.

తిరుపతి పరిశోధన కార్యక్రమం క్రింద వ్యాధిసోకిన 688 జీవాలను పరిశీలించటం జరిగిందని పశువైద్యశాస్త్ర కళాశాల ప్రిన్సిపల్, ఈ కార్యక్రమంలో ముఖ్యపరిశోధకులు అగు డాక్టర్ టి. ఎ. శాస్త్రి చెప్పారు. "గొర్రెలు, పొట్టేళ్ళు రెండూసమానంగానే ఈ వ్యాధికి గురౌతుంటాయి. నాటుజీవాలకంటే సీమజాతి గొర్రెలకు వ్యాధి తీవ్రంగా సోకుతుంది" అంటారాయన.

ఏప్రిల్, జూలై మాసాలలో ఈ వ్యాధి విస్తారంగా వస్తుందని చెప్పారు డాక్టర్ శాస్త్రి. "అతివేష్టం, అతి శీతలం, అధిక వర్షాలవల్ల ఏర్పడే తేమ ఈ వ్యాధికి బాగా అనుకూలిస్తాయి" అంటారాయన.

తిరుపతి కాలేజీలో ఈ మూడేళ్ళ పరిశోధన పథకానికి అమెరికా ప్రభుత్వం పి యల్. 480 నిధులనుండి 55,000 రూపాయల విరాళం (గ్రాంటు) ఇచ్చింది.

"బాక్టీరియా, వైరస్, పారసిటిక్, ఫంగస్" క్రిములద్వారా ఈవ్యాధి సోకుతుందని తేలింది, అన్నారు డాక్టర్ శాస్త్రి.

ప్రస్తుతం ఈ వ్యాధిని యాంటీబయోటిక్స్ ఔషధాలతో చికిత్స చేస్తున్నారు. "అయితే ఈ చికిత్స కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. వ్యాధి ముదిరినప్పుడు ఈ ఔషధాలు పనిచేయవు" అన్నారాయన.

గొర్రెల న్యుమోనియావ్యాధికి ఇండియాలో ఇంతవరకు ఎలాంటి టీకామందు కనిపెట్టడం జరగలేదు. డాక్టర్ శాస్త్రి, ఆయన బృందంవారు కలిసి ఈ వ్యాధిని నివారించే టీకా మందు తయారుచేయుటాకి ఒక అయిదేళ్ళ పథకం రూపొందించారు. ఈవ్యాధి కారకాలగు సూక్ష్మజీవులను వెలికితీసి వాటితో టీకామందు తయారు చేయవచ్చునని వీరు ఆశిస్తున్నారు.

ఇలాంటి టీకా మందు తయారు చేసేదాకా గొర్రెలన్యుమోనియావ్యాధి నివారించటానికి ముందు జాగ్రతలు తీసుకోవటం అవసరం అంటారు డాక్టర్ శాస్త్రి. ఉదయంపూట గొర్రెలను చెరువుల, చెలమలు, వాగులు, వంకలు ప్రక్కకి పోనివ్వ

తరువాత 8 వ పేజీలో

ఫోను: 884

## ఊర్వశి టెక్స్టైల్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు.

**20-10-74 నుండి 25-12-74 వరకు**

నిర్ణయించిన వస్త్రములపై

## 10% నుంచి 20%

**తగ్గింపు ధరలు**

**(టాటామిల్సు అప్రూవ్డ్ షో రూం)**

3-11-74, 10-11-74 ఆదివారములు దీపావళికిగాను

అంగడి తెరువబడును.

---

## దీపావళి

పండుగకు అనేక

సరిక్రొత్త రకములు

వచ్చియున్నవి

**మాడరన్ స్టోర్సు**

ట్రంకురోడ్డు - నెల్లూరు

—— ఫోను : 421 ——

డీలర్లు

చెన్ని, మెట్టూరు, TANTEX

మావద్ద 100% NYLON

బనియన్లు వచ్చియున్నవి

---

**శ్రీ విజయ ఫైనాన్సు కార్పొరేషన్**

జొన్నలగడ్డవారివీధి, నెల్లూరు.

**బెనిఫిట్ కం సేవింగ్సు స్కీము**

**36 డ్రా. 30-10-74**

973 మోడెం చినవెంకటసుబ్బయ్య నెల్లూరు.

516 పెండేల సుబ్బారావు, కావలి.

594 ఎన్. రామచంద్రారెడ్డి, అల్లూరు.

1249 వై. మంజుల, నెల్లూరు.

1497 పొదర్తి కమలమ్మ, నెల్లూరు

---

JIYAJEE FABRICS

## దీపావళి సందర్భమున

ప్రత్యేక తగ్గింపు

1-11-74 నుండి 30-11-74 వరకు

అన్నిరకముల వస్త్రములపై

## 10% తగ్గింపు

జియాజీ సూటింగ్స్, షర్టింగ్సు, డ్రస్ మెటీరియల్స్

అధునాతనమైన చీరలు ఎన్నోరకములుగలవు.

## జియాజి సూటింగ్

మిల్స్ అప్రూవ్డ్ షో రూం (ఎయిర్‌కండిషన్డ్)

**టియారా** (స్త్రీల ప్రత్యేక సెక్షన్)


ట్రంకురోడ్డు - నెల్లూరు.

Phone: 1204.

---

*Get more for less!*

# BIG 20%



**DIVALI DISCOUNT SALE**

# BOMBAY DYEING

**M/s. M. Suryanarayana & Co., Trunk Road - NELLORE.**

PHONE : 1039


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P